రిపోర్టర్లు కావలెను
కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.
Cell: 9866584957



వాయిస్
# కందనవోలు
VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక



ANDHRARRADESH: "KRISHNA "NTR DISTRICT GUNTUR, KURNOOL NANDYALA, ANANTHAPURAM, SATHYA SAI, YSR KADAPA, ANNAMAYYA "TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI Eluru, "VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA: MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT, HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కృష్ణ మంగళవారం 09-12-2025 సంపుటి :01 సంచిక : 74 పేజీలు : 8 వెల : రూ 2-00


## కరెంట్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్



అమరావతి, డిసెంబర్ 8: విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే సిట్యుయేషన్ చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ. 9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు చార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు చార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్‌లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ఫైవ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్ళు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్ధ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)... అలాగే 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ. 7 లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి అదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

## ఇసుక స్కాం కేసు.. సుప్రీంలో కీలక పరిణామం



న్యూఢిల్లీ, డిసెంబర్ 8: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ సుప్రీంలో ఐఏ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది. కాగా.. చిత్తూరు జిల్లా లోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి-2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది. ఈసీలు ప్రభుత్వమే తీసుకుందని, తాము తవ్వకాలు మాత్రమే చేపట్టినందున జరిమానా ప్రభుత్వమే చెల్లించాలని జేపీ వెంచర్స్ సుప్రీంకు తెలియజేసింది. ఇప్పటి వరకూ ఈ వాదనను ఎక్కడా వినిపించకుండా కొత్తగా తెరపైకి జేపీ వెంచర్స్ తీసుకొచ్చింది. జేపీ వెంచర్స్ వాదనలకు సమాధానం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## కడపలో జగన్‌కు బిగ్ షాక్



కడప, డిసెంబర్ 8: ఏపీలో అధికారం కోల్పోయినప్పటి నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. కేవలం 11 సీట్లతో ఘోర ఓటమిని చవిచూసిన జగన్‌కు.. పార్టీ నేతలు కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత ముఖ్య నేతల నుంచి కిందస్థాయి శ్రేణులు అందరూ కూడా పార్టీని వీడుతున్నారు. ఓటమి మొదలు జగన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా సొంత ఇలాకాలో జగన్‌కు ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు. పులివెందులలో వైసీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. వేంపల్లి పట్టణంలో పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సమక్షంలో కొంతమంది వైసీపీ శ్రేణులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బీటెక్ రవి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలన చూసి పులివెందుల వైసీపీ నేతలు పార్టీలో చేరుతున్నారని బీటెక్ రవి వెల్లడించారు.

## జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు..

### వందేమాతరంపై చర్చలో మోదీ




న్యూఢిల్లీ: వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ 'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దేశ దురదృష్టమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు. జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అందులో పేర్కొన్నారని, గీతాన్ని సమీక్షించాలని కోరారని వివరించారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు. బ్రిటిష్ వారు 1905లో బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం ఒక ఆయుధంలా బలంగా నిలబడి ఐక్యతా స్ఫూర్తిని రగిల్చిందని మోదీ చెప్పారు. విభజించి పాలించాలనే విధానాన్ని బ్రిటిషర్లు అవలంభించినప్పుడు బెంగాల్ మేథో శక్తి దేశానికి మార్గదర్శకం చేసిందని అన్నారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

## మావోయిస్టు పార్టీకి మరొక ఎదురు దెబ్బ.. లొంగిపోయిన అగ్రనేత



మావోయిస్టు పార్టీకి మరొక ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు రామ్‌ధేర్ రాజ్ పోలీసులకు ఇవాళ(సోమవారం) లొంగిపోయారు. రామ్‌ధేర్‌తో పాటు మరో 12మంది సాయుధ నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులకు లొంగిపోయారు. రామ్‌ధేర్ ఎంఎంసీ జోన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు. ఆయనపై రూ.కోటికి పైగా రివార్డ్ ఉంది. రామ్‌ధేర్ కీలక నక్సలైట్ దాడుల్లో పాల్గొన్నారు. రామ్‌ధేర్ రాజ్ ఛత్తీస్‌గఢ్‌లోని నందగావ్‌లోని సీఎం విష్ణుదేవ్ సాయి ముందు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లలో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు. కాగా, మావోయిస్టుల చర్యలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మావోయిస్టుల చర్యలను కేంద్ర బలగాలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నాయి. ఇటీవల ఏపీలోని మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు పలువురు మావోయిస్టు కీలక నేతలు ఎన్‌కౌంటర్ అయ్యారు. భద్రత బలగాల చర్యలను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలోనే రామ్‌ధేర్‌తో పాటు పలువురు నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయినట్లు సమాచారం.

## సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసు



న్యూఢిల్లీ: కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాల వేళ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కు సుప్రీంకోర్టు సోమవారంనాడు నోటీసులు ఇచ్చింది. 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిద్ధరామయ్య ఎన్నికను సవాలు చేస్తూ ఆ నియోజకవర్గం ఓటరు కె.శంకర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని సిద్ధరామయ్యను కోర్టు ఆదేశించింది. కర్ణాటక ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఐదు ఎన్నికల హామీలను ఇచ్చిందని, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలకు ఇవి విరుద్ధమని పిటిషనర్ గతంలో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. సిద్ధరామయ్య అంగీకారంతోనే మేనిఫెస్టో విడుదల చేసినందున సిద్ధరామయ్య అవినీతికి పాల్పడ్డారని పిటిషన్ వాదించారు. సిద్ధరామయ్య ఎన్నిక చెల్లదని ప్రకటించాలని, ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా డిబార్ చేయాలని కోరారు. అయితే ఈ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి సునీల్ దత్ యాదవ్ కొట్టివేశారు. ఎన్నికల్లో హామీలివ్వడం అవినీతికి పాల్పడటం కాదని పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సిద్ధరామయ్య 2023 ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నంచి ఎన్నికై ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు.

కందనవోలు

ఆదివారం 07-12-2025

# ఆలూరు లో సహకార బ్యాంకు ఉద్యోగులు ధర్నా..

## జీవో 36 అమలు చేయాలని ఉద్యోగుల డిమాండ్..






కందనవోలు న్యూస్ డిసెంబర్ 08:ఆలూరు పట్టణంలో కేడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు సహకార బ్యాంకు మరియు సహకార సంఘాల సిబ్బంది మంగళవారం విధులు బహిష్కరిస్తూ తీవ్ర నిరసనకు దిగారు. నియోజకవర్గం కేంద్రాల నుంచి చేరుకున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు సీఐటీయూ నాయకులు సంఘీభావం ప్రకటించి ఉద్యోగులకు మద్దతు తెలియజేశారు.ఉద్యోగులు డిఎల్ఎన్ఎఫ్ ద్వారా నిరవధికంగా జీతభత్యాలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, అలాగే తక్షణమే జీవో నెంబర్ 36ను అమలు చేసి సహకార సంఘాల ద్వారానే రైతులకు పంట రుణాలు విడుదల చేయాలని కోరారు. పంట రుణాల పంపిణీ వ్యవస్థను మళ్లీ సంఘాల చేతుల్లోకి తీసుకురావడం ద్వారా రైతులకు సులభతరం అవుతుందని వారు తెలిపారు.అదే సమయంలో 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్‌గా ప్రకటించాలని, వారికి సమాన హోదా, వేతనాలు, భద్రత కల్పించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరసన చేపట్టినట్లు నాయకులు స్పష్టం చేశారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని ఉద్యోగులు హెచ్చరించారు..

## రైతులకు రబీ సీజను పంటలకు సబ్సిడీ పై వేరుశనగ, మినుములు పంపిణీ, వ్యవసాయ అధికారి వరప్రసాద్




కర్నూలు జిల్లా, (కందనవోలు న్యూస్)కోసిగి మండలం :- రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా మరియు వేరుశనగ, మినుములు,విత్తనాలు పంపిణీ వేస్తున్నట్లుమండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు.సోమవారం రైతు సేవా కేంద్రంలో రైతులకు రబీ- సీజనుకు సంబంధించి 100% సబ్సిడీపై మినుముల విత్తనాలు మరియు 40% సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఒక క్వింటా ఐ-6 వేరుశనగ విత్తనాలు పూర్తి ధర 9200 రూపాయలు కాగా, 3680 రూపాయలు సబ్సిడీ మినహాయించి ఒక క్వింటాకు 5520 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, వేరుశనగ విత్తనాలు డిసెంబరు రెండవ వారం వరకు విత్తుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు.అలాగే ఎఃఔ-8 రకం మినుములు 100% సబ్సిడీపై 100 ప్యాకెట్లు కోసిగి మండలానికి కేటాయించడం జరిగిందని ఈ రకం మినుములు వరిమాగానులలో విత్తుకొనుటకు అనువైనవని 80-85 రోజుల పంట కాలం కలిగి ఉండి ఎకరాకు 8-10 క్వింటాళ్ల వరకు దిగుబడి అందిస్తాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ( 45 కేజీల ఒక బస్తా 266.5 రూపాయలు ) రైతుబరోసా కేంద్రాలాద్వార అందిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, కావలసినవారు రైతు సేవ కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## జై భీమ్ సినిమా స్ఫూర్తి ప్రదాత రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రు ముఖ్య అతిథిగా హాజరగు సెమినార్ ను జయప్రదం చేయండి.

///కందనవోలు న్యూస్ కర్నూలు :- రాజ్యాంగం సవాళ్లు - పౌరుల బాధ్యత “ అనే అంశంపై డిసెంబర్ 13న ఉదయం 11 గంటలకు కర్నూల్ నగరంలోని టీజీవి కళాక్షేత్రంలో మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ సెమినార్ ను జయప్రదం చేయాలని కోరుచూ బార్ అసోసియేషన్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, వివిధ లాయర్ల సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా కోర్టు ఆవరణంలో కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారు సీనియర్ న్యాయవాది జయరాజు, కన్వీనర్ నరసింహ, ఐలు కేంద్ర నాయకులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రజాహిత వేదిక కన్వీనర్ మురళి, బాలోత్సవం కార్యదర్శి ధనంజయ, లాయర్లు రవికాంత్, సుమంత్, హైమావతి, ముంతాజ్ బేగం, సుబ్బయ్య, రాజేష్, నిత్యజీవ రాజు, శ్రీనివాసులు, రవిరాజు, మాదన్న తదితరులు పాల్గొన్నారు.




# గ్రాండ్ ఛాంపియన్ షిప్ లను అభినందించిన బిసి రాజారెడ్డి

## ముగిసిన ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ - 2025

## = విజేతలకు కప్పులు అందజేసిన బిసి రాజారెడ్డి







కందనవోలు న్యూస్ బనగానపల్లె.. బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ - 2025 ముగిసింది. కరాటే పోటీలో రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచిన వారికి బిసి రాజారెడ్డి చేతుల మీదుగా కప్పులను అందజేశారు.ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించిన వారిని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. బాలికల కటా విభాగంలో కర్నూలు ఆూం స్టేడియం చెందిన హాసిని బాయి, బాలికల కుమితే విభాగంలో తిరుపతికి చెందిన ఎస్ వెంకట సుజాత, బాలుర కటా విభాగంలో బనగానపల్లె జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమికి చెందిన సాయి చరణ్ రెడ్డి, బాలుర కుమితే విభాగంలో బనగానపల్లెకు చెందిన చైతన్య రెడ్డిలు గ్రాండ్ ఛాంపియన్ షిప్ లు సాధించారు. ఈ మేరకు బిసి రాజారెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించి కప్పులను అందజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... ఒఖూఐఐ వైస్ ప్రెసిడెంట్ కే. ప్రతాప్ కుమార్, జనరల్ సెక్రెటరీ విజయ్, జూఐం నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ కళ్యాణ్, జనరల్ సెక్రెటరీ సూర్య వంశీల ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, తెలంగాణ ప్రెసిడెంట్ సాదక్ భాష పాల్గొన్నారు.

# రైతు సహకార సంఘాల ఉద్యోగుల నిరాసనలు







కందనవోలు న్యూస్ గూడూరు : గూడూరు పట్టణంలో కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో సోమవారం రైతు సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం కోరుతూ నీరసనకు దిగారు, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కే డి సి సి బ్యాంక్ మేనేజర్ యూనిటీ మేడం మరియు గూడూరు సహకార సంఘం అధ్యక్షులు బి.దానయ్య, సి. బెళగల్ సహకార సంఘం అధ్యక్షులు పోలకల్ అధ్యక్షులు ధనవంతు వీరి నిరాశనకు మద్దతునిస్తూ సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా గూడూరు సహకార సంఘం అధ్యక్షులు దానయ్య మాట్లాడుతూ జిల్లా చైర్మన్ మరియు నాయకులు స్పందించి సహకార సంఘం ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరాశనకు మద్దతు తెలిపి వారి న్యాయమైన డిమాండ్లు సాధనకై సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ యూనిటీ మేడం మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం సహకార సంఘం ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరాశనకు తాము మద్దతునిస్తున్నామని ప్రభుత్వం వారి డిమాండ్లను అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు మండల సహకార సంఘం సీఈఓ శివకుమార్ రెడ్డి సి.బెళగల్ సీఈఓ ఎస్ కాజా హుస్సేన్ పొలికల్ సీఈఓ లక్ష్మన్న సిబ్బంది మధుమోహన్ రెడ్డి చంద్రశేఖర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర మీడియా కో-కన్వీనర్‌గా అంబన్నకు ప్రతిష్ఠాత్మక బాధ్యత..






కందనవోలు న్యూస్ డిసెంబర్ 08:ఆలూరు బిజెపి పార్టీ కార్యకలాపాల్లో అచంచలమైన నిబద్ధతతో, ప్రజలతో మమేకమవుతూ, నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలూరు తాలూకా బిజెపి నేత ఆలూరు అంబన్నకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్ర మీడియా కో?కన్వీనర్‌గా ప్రతిష్టాత్మక నియామకం అందించారు. పార్టీ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంబన్న చూపిన కృషి, ఆయన విశ్వసనీయత ఈ పదవికి అర్హతను చాటిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ నియామకానికి మద్దతు తెలిపిన జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణతో పాటు జిల్లా స్థాయి కీలక నేతలందరికీ అంబన్న హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మరింత శక్తివంతంగా పనిచేసి, బిజెపి బలోపేతం కోసం నిరంతర కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.పార్టీకి అంకితభావంతో పనిచేసే అంబన్న కొత్త బాధ్యతలతో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతారని బిజెపి శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# ఉప్పర సంఘం నూతన కమిటీ ఎన్నిక

## భగీరథ మహర్షి విగ్రహా ఏర్పాటు కు స్థల పరిశీలన,



కర్నూలు జిల్లా, (కందనవోలు న్యూస్)కోసిగి మండలం :- సజ్జలగుడ్డం గ్రామ నూతన కమిటీ ని ఎన్నుకున్నట్లు, జిల్లా నూతన అధ్యక్షుడు గోనబావిగోపాల్, జిల్లా కార్యదర్శి వీరేంద్ర ,తెలిపారు. సోమవారం సజ్జల గ్రామంలో ఉప్పర సంఘం ను బలోపేతం చేయడానికి, త్వరలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు జిల్లా నాయకులు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. నూతన గ్రామ అధ్యక్షులుగా ఉప్పర హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పర నాగరాజు, ట్రెజర్ గా నెట్టేకంఠయ్య,శివానందయ్య, బసవ రాజులనుఎన్నుకున్నట్లుజిల్లా అధ్యక్షులు తెలిపారు.ఎన్నికైన నూతన కమిటీ జిల్లా నాయకులను శాలువా పూల మా లతోసన్మానించారు.ఈ పెద్దలుఆటో అంజనేయులు, నాగరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





కర్నూలు కలెక్టరేట్ ప్రతినిధి:కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజతో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమ కార్యక్రమాలు, బాల్య వివాహాల నిర్మూలన, తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఐసీసీ, కార్యకలాపాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ పాల్గొన్నారు

# అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ఆలూరు నుండి 110 వాహనాల భారీ రాక..



కందనవోలు న్యూస్ డిసెంబర్ 08:అటల్ బిహారీ వాజపేయి సుపరిపాలన యాత్రను పురస్కరించుకొని కర్నూలు జిల్లాలో 12వ తేదీన అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న సందర్భంగా ప్రత్యేక పర్యటనలో భాగంగా ఆలూరు అసెంబ్లీలో సమావేశం ఘనంగా జరిగింది. గుమ్మనూరు నారాయణ, కమలమ్మ నేతృత్వంలో 110 వాహనాలతో భారీ ర్యాలీగా కార్యకర్తలు పాల్గొని యాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తామని.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ ముందుగా తన జన్మదిన వేడుకలను కార్యకర్తలతో కలిసి జరుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఇచ్చిన సుపరిపాలన స్ఫూర్తితో, ప్రధాని నరేంద్ర మోదీ పథకాల్ని ప్రజలకు చేరే విధంగా యాత్రను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశాన్ని కార్యక్రమం ఇంచార్జీలు గుమ్మనూరు కమలమ్మ, తిమ్మప్ప సమన్వయం చేశారు. జిల్లా పాదాదికారులు, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బసవరాజు, జిల్లా నాయకులు వెంకట్ రాముదు,నియోజకవర్గ మండల కన్వీనర్లు, రవీంద్ర స్వామి, తిమ్మప్ప, కాసినీబి,జడ్పీటిసి ఏరూరు శేఖర్, అరికెర సర్పంచ్ నాగరాజు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యాత్రను విజయవంతం చేస్తామని తెలిపారు..

# ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా “పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్(ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)” కార్యక్రమం...

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

## సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 46 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి శ్రీ తుషార్ డూడి,

చిత్తూరు,కందనవోలు, డిసెంబర్ 08:ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి శ్రీ తుషార్ డూడి, ఎఖూ గారు ఆదేశించారు. “ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి”.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి గారిని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ శ్రీ ఎస్.ఆర్.రాజశేఖర రాజు గారిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. “ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం” అని ఎస్.పి గారు అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ”పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది,” అని ఎస్.పి గారు మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 46 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...చీటింగ్ ? 3, కుటుంబ తగాదాలు ? భూ తగాదాలు ? 7, ఇంటి తగాదాలు - 2, ప్రేమ వివాహం - 1, డబ్బు తగాదాలు ? 8, చిన్న గొడవలు - 6, పోలీస్ సేవలు - 5, ఆస్తి తగాదాలు ? 7.



# ముదిరాజ్ చరిత్రలో కొత్త అధ్యాయం

దుబాయ్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ మహాసభ

IMF
INTERNATIONAL MUDIRAJ FORUM

కందనవోలు హైదరాబాద్ చారిత్రాత్మక గ్లోబల్ కాన్ఫరెన్స్‌ను ప్రకటించిన అంతర్జాతీయ ముదిరాజ్ ఫోరం (ఎ.ఓ.ఈ) రాజ్యాంగం, గ్లోబల్ బైలాస్, సంస్థ రూపకల్పన ఆవిష్కరణ ప్రపంచవ్యాప్త ముదిరాజ్ సమాజానికి ఆహ్వానంప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ముదిరాజ్ సమాజాన్ని ఒక అంతర్జాతీయ వేదికపైకి తీసుకువస్తూ, అంతర్జాతీయ ముదిరాజ్ ఫోరం (ఎ.ఓ.ఈ) తన తొలి ప్రపంచ ముదిరాజ్ మహాసభను ప్రకటించింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమం ×డిసెంబర్ 13, 2025 (శనివారం)×న దుబాయ్‌లో ఎ.ఓ.ఈ అధికారిక టేకాఫ్ సమ్మిట్ పేరుతో నిర్వహించబడనుంది. ఈ మహాసభలో ఎ.ఓ.ఈ యొక్క రాజ్యాంగం, పాలనా వ్యవస్థ, గ్లోబల్ బైలాస్, అలాగే సంస్థ యొక్క అధికారిక గుర్తింపు, లోగో, భవిష్యత్ దిశా నిర్దేశం అధికారికంగా ఆవిష్కరించబడతాయి. ప్రపంచస్థాయి దృక్పథంతో ముదిరాజ్ సమాజం స్వీయ శక్తి, నాయకత్వ వికాసం, సమిష్టి అభివృద్ధి దిశగా ముందడుగు వేయడంలో ఎ.ఓ.ఈ ముఖ్య భూమిక పోషించనుంది. ప్రపంచ అనుసంధానం, బహుళ సాంస్కృతిక వాతావరణం, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన నగరం దుబాయ్, ఈ తొలి అంతర్జాతీయ మహాసభకు ఆతిథ్యం ఇస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో నివసిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు, వృత్తిపరులు, వ్యాపారవేత్తలు, యువత, మేధావులు, ఉద్యోగులు ఈ విశిష్ట గ్లోబల్ సమావేశానికి హాజరుకావాలని ఎ.ఓ.ఈ కోరుతోంది. ఈ సమ్మిట్ కేవలం సమావేశం మాత్రమే కాదు; ప్రపంచ ముదిరాజ్ సమాజం కలిసి కొత్త దిశగా ప్రయాణం ప్రారంభించే చారిత్రాత్మక ఘట్టం. సమాజ అభివృద్ధి, ఐక్యత, స్వాభిమానాన్ని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టే కొత్త అధ్యాయం ఇది. ఎ.ఓ.ఈ అధికారిక టేకాఫ్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పాల్గొనదలచిన వారు క్రింది లింక్ ద్వారా తమ వివరాలతో పాటు చిన్న రాత (లితీతిబివ-బీజూ) సమర్పించి రిజిస్టర్ కావచ్చు. అంతర్జాతీయ స్థాయి హాజరు ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

# అసంపూర్తిగా ఉన్న ఉర్దూ స్కూల్ భవనాలను పూర్తి చేయాలి...

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉర్దూ స్కూల్ భవనాల పరిశీలన..





కందనవోలు దేవనకొండ : మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన ఉర్దూ స్కూల్ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని మండల కార్యదర్శి కే. భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉర్దూ స్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రమైన దేవనకొండ సంత మార్కెట్ నందు నిర్మించనున్న ఉర్దూ స్కూల్ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. 2017 సంవత్సరంలో దాదాపు కొంతమేరకు నిధులు మంజూరఇనప్పటికీ నేటి వరకు పూర్తి కాకపోవడం వల్ల పనులు మధ్యలోనే నిలిపివేయడం దారుణమన్నారు. ప్రస్తుతము దేవనకొండ ఎంపీపీ మెయిన్ స్కూల్ నందు చాలీచాలని గదులలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న ఉర్దూ స్కూల్ విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉర్దూ స్కూల్ విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని దృష్ట్యా అదనపు గదులు నిర్మించాలని తద్వారా నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మనోజ్, రవికుమార్, రంగన్న, రాజు, శరత్, ఉపేంద్ర ,మధు, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు బద్రీనాథ్ మరణంపై అల్తాఫ్ భాష సంతాపం

పుంగనూరు, కందనవోలు,డిసెంబర్ 08:-పుంగనూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంటల అల్తాఫ్ భాష, చిత్తూరు టిడిపి సీనియర్ నాయకులు కీర్తిశేషులు మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు నాయుడు సోదరులు డీకే బద్రీనాథ్ మరణ వార్తపై, అల్తాఫ్ భాష తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం బద్రీనాథ్ పార్థివ దేహాన్ని సందర్శించి అశ్రునివాళులు అర్పించిన అల్తాఫ్ భాష మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి బద్రీనాథ్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటు అని అన్నారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# పత్రికల్లో వచ్చే వార్తలకు అధికారులు స్పందించాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కందనవోలు కలెక్టరేట్ ప్రతినిధి: పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతోందన్నారు. ప్రీ-ఆడిటింగ్ బృందాల ద్వారా అర్జీల పరిష్కారం లో నాణ్యతను పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూసి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంప్రాపర్ రెడ్రెసెల్ ఉండకూడదని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుతో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి, స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అర్జీలు అత్యధికంగా వస్తున్నందున, ఈ శాఖలు వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు అర్జీలకు సంబంధించి ఎండార్స్‌మెంట్ సక్రమంగా ఇవ్వడం లేదని, స్పష్టంగా, త్వరితగతిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ వార్తాపత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి నివేదికను పంపించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, పందుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్న క్యాంటీన్లను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేసి, తనిఖీల ఫోటోలను అధికారుల గ్రూప్ లో అప్లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 450 మంది పాఠశాలకు గైర్ హాజరు అయినట్లు గుర్తించామని, వారిని తిరిగి పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఇఓ, ఆర్డీవో లను ఆదేశించారు. ఆ విద్యార్థుల కుటుంబాలు వలసలకు వెళ్లినట్లయితే,తలిదండ్రులతో మాట్లాడి, వారిని తిరిగి రప్పించి, సీజనల్ హాస్టళ్లలో విద్యార్థులను చేర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక విద్యా ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు డ్రాపౌట్ అయినా ప్రతి విద్యార్థి కూడా పాఠశాలకు తిరిగి చేరే వరకు అధికారులు ఫాలోఅప్ చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కీలకమైన దశ అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి పదవ తరగతి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు తరగతి గదికి చేరాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం,

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

///ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 119 ఫిర్యాదులు.///కందనవోలు న్యూస్ కర్నూలు :- కర్నూలు జిల్లా లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని, సర్వ శిక్ష అభియాన్ లో ప్రభుత్వ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి రూ. 1 లక్ష తీసుకొని గూడూరు కు చెందిన సుధాకర్ ఫేక్ ఆర్డర్ కాపీ ఇచ్చి 2 నెలలు పని చేయించుకుని మోసం చేశాడని కర్నూలు, శ్రీరామ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు. ఇద్దరు కుమారులు ఉన్నారు . నాకు అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నాకు అన్నం పెట్టే విధంగా చూడాలని , న్యాయం చేయాలని గూడూరు కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు. కర్నూలు ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ కు చెందిన కాశీం వలి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన భారతి ఫిర్యాదు చేశారు. కర్నూల్ , వెంకాయ పల్లె దగ్గర ఉన్న 1 ఎకర 40 సెంట్ల మా భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, మిలటరీ కాలనీ కి చంద్రమ్మ ఫిర్యాదు చేశారు. కర్నూలుకు చెందిన బొజుగు కిషోర్ రూ. 11 లక్షల 10 వేలు తీసుకొని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఫేక్ లెటర్ ఇప్పించి మోసం చేశాడని హైదరాబాద్ కు చెందిన దీప ఫిర్యాదు చేశారు.పవన్ రెసిడెన్సి ఓనర్స్ వాట్సప్ గ్రూప్ లో నన్ను అవమానిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ కు చెందిన జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ లు పాల్గొన్నారు.





# 12 ఏళ్ల పాపకు అడ్రినల్ గ్రంథిలో క్యాన్సర్!

30-50 ఏళ్లలోపు వారికి రావడం చాలా అరుదు

కణితితో బీపీ పెరిగిపోయి బాలికకు తలనొప్పి

లాప్రోస్కోపిక్ పద్ధతిలో కణితిని తొలగించిన కిమ్స్ కడల్స్

కర్నూలు వైద్యులు కందనవోలు కర్నూలు, నంద్యాల ప్రాంతానికి చెందిన 12 ఏళ్ల బాలికకు అత్యంత అరుదైన సమస్య వచ్చింది. సాధారణంగా 30-50 ఏళ్ల మధ్యన మాత్రమే వచ్చే అడ్రినల్ గ్రంధి కణితి ఆమెకు చిన్న వయసులోనే వచ్చింది. ఆమెకు చికిత్స చేసి, నయం చేసిన కర్నూలు కిమ్స్ కడల్స్ కర్నూలు కన్సల్టెంట్ పీడియాట్రిక్, నియోనాటల్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ సాయిప్రసూన ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఆరో తరగతి చదువుతున్న ఆ బాలికకు ఉన్నట్టుండి విపరీతంగా తలనొప్పి వస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెను పిల్లల వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. ఆమెకు బీపీ బాగా పెరిగినట్లు తెలిసింది. కొన్ని రక్తపరీక్షలు చేయగా, పీటీ కూడా ఎక్కువగా ఉంది. సాధారణంగా ఇది 30, 40 ఏళ్లు పైబడినవారిలోనే ఉంటుంది. దాంతో కారణమేంటా అని అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయగా, అడ్రినల్ గ్రంధిలో వాపు ఉన్నట్లు తెలిసింది. అప్పుడు మెరుగైన చికిత్స కోసం కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకవచ్చారు. ఇక్కడ ఆమెను పరీక్షించగా, అడ్రినల్ గ్రంధిలో కణితి ఉన్నట్లు తెలిసింది. దాని పేరు ఫియోక్రోమోసైటోమా. ఇది చాలా అరుదుగా ఏర్పడుతుంది. దీనివల్ల శరీరంలో అధికంగా హార్మోన్లు (క్యాటెకోలమిన్స్) ఉత్పత్తి అయ్యి, రక్తపోటు బాగా పెరిగిపోతుంది. దీన్ని అలాగే వదిలేస్తే మరింత సమస్యకు కారణమవుతుంది. దాంతో ఆ బాలికకు ఏర్పడిన కణితి తొలగించాలని నిర్ణయించాం. అయితే అప్పటికే పాపకు బీపీ ఎక్కువగా ఉండడంతో ముందుగా దాన్ని తగ్గించేందుకు అవసరమైన చికిత్సలు చేశాం. బీపీ పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత లాప్రోస్కోపిక్ పద్ధతిలో కణితిని పూర్తిగా తొలగించాం. సాధారణంగా ఇలాంటి కణితులు చాలా అరుదుగానే బయటపడతాయి. అయితే అనుకోకుండా ఈ పాప విషయంలో త్వరగా బయటపడడంతో వెంటనే చికిత్స చేసి, దాన్ని పూర్తిగా తీసేయగలిగాం. ఇది క్యాన్సర్ కణితే అయినా, ఇప్పటివరకు ఆమెకు ఇతర అవయవాల్లోకి ఎక్కడా వెళ్లలేదు. పెద్ద వయసులో అయితే అండకోశాలు, ఇతరత్రా అవయవాల్లోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది. పాపకు వేరే ఎక్కడా ఎలాంటి సమస్య లేకపోవడంతో ఆమెకు రేడియేషన్, కీమోథెరపీ లాంటివి కూడా అవసరం పడలేదు. అయితే, తర్వాత పెద్ద అయ్యేకొద్దీ వేరే రకం క్యాన్సర్లు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అందువల్ల జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడు వైద్యులకు చూపించుకోవాలి" అని డాక్టర్ సాయిప్రసూన వుడత తెలిపారు.






# కందులను క్వింటం పదివేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

బెంగళూరు-మంత్రాలయం ప్రధాన రహదారి పై ధర్నా

రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు.

రైతుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

భారత కమ్యూనిస్టు పార్టీ

తుగ్గలి కందనవోలు న్యూస్: రైతులు పండించిన కంది పంటను క్వింటం పదివేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తుగ్గలి మండల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని బెంగళూరు?మంత్రాలయం ప్రధాన రహదారిపై రైతులతో కలిసి సిపిఐ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించి రోడ్డును దిగ్బంధం చేశారు.రోడ్డు దిగ్భంధం కావడంతో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంది పంటకు తక్షణమే పదివేల రూపాయల మద్దతు ధరను ప్రకటించి రైతుల ద్వారా ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అధిక వర్షాలతో కంది పంట పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు కందుల దిగుబడి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు.ఎకరాకు 20 నుండి 25 వేల రూపాయల చొప్పున పెట్టుబడి పెడితే ఎకరానికి కనీసం 5 వేల రూపాయలు దిగుబడి రావడంలేదని వారు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల వలన రైతులకు అప్పులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు తెలియజేశారు.ఇంతగా రైతాంగం నష్టపోతుంటే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వారు తెలియజేశారు.తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, రైతులకు పంట నష్టపరిహారాన్ని అందజేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీసం పండించిన పంటను కూడా ప్రభుత్వాలు మద్దతు ధరలకు కొనడం లేదని,దళారుల చేతిలో రైతులు తక్కువ ధరలకే ధాన్యాన్ని అమ్ముకొని మరింత నష్టపోతున్నారని వారు తెలియజేశారు. కంది పంటను పదివేల రూపాయల మద్దతు దరతో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని వారు తుగ్గలి తహసిల్దార్ రవికు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,మండల కార్యదర్శి సుల్తాన్, మండల సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్,ఉప్పర్లపల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు,రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నగరపాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ..





చిత్తూరు ,డిసెంబర్08:-( కందనవోలు) నగరపాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీ ఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, ప్రజారోగ్య విభాగం-2, మెప్మా -2, టౌన్ ప్లానింగ్ -1, టిడ్కో -1 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ ఎంహెచ్వో డా పి.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28 అర్జీలు**
**టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలి**



కందనవోలు కర్నూలుప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి సహకారం అభినందనీయం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**రూ.10.64 లక్షలు ఆస్తి పన్నులు వసూలు**



కందనవోలు కర్నూలునగర ప్రగతికి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్నులను చెల్లిస్తున్న వాణిజ్య సముదాయాల యజమానుల సహకారం అభినందనీయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మూడు వాణిజ్య దుకాణాల నుండి వచ్చిన రూ.10,64,111/- విలువైన చెక్కులను రెవెన్యూ విభాగ సిబ్బంది కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రతీ పౌరుడు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ పిలుపునిచ్చారు .కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు రాజు, భార్గవ్, సుహైద్, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**అత్యున్నత మానవతా విలువలు బోధించిన మహనీయుడు జీసస్: డాక్టర్ రవి కృష్ణ**
**మనుష్య లోకాన్ని రక్షించడానికి క్రీస్తు జన్మించాడు**
**డాక్టర్ ఆంద్రూస్ జేసుదాస్.. డాక్టర్ రాజశేఖర్ రచించి, రూపొందించిన మహిమోన్నతుని జననం వీడియో గీతాన్ని ఆవిష్కరించారు**
**నంద్యాల మత సామరస్యానికి ప్రతీక: తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎన్ఎండి ఫిరోజ్**













కందనవోలు నంద్యాల...నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో,నంద్యాల క్రిస్టియన్ వైద్యుల నిర్వహణలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కె.ఈ.పి. వీ. రాజశేఖర్, సభ్యులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిషోర్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ రూఫస్, డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ మోనాలిసా వాద్య సంగీత బృందం సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతలను అలరించాయి. కర్నూలుకు చెందిన ప్రముఖ యూరాలజీ వైద్యులు డాక్టర్ ఆంద్రూస్ జేసుదాస్ ప్రధాన వక్తగా పాల్గొని క్రిస్మస్ పర్వదిన సందేశాన్ని అందించారు. ఆంద్రూస్ జేసుదాస్ మాట్లాడుతూ మానవ లోకాన్ని రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని,మానవాళిని కాపాడడం కోసం సిలువ వేయబడి రక్తం చిందించారని, ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహాయపడే గుణం అలవర్చుకోవాలని అన్నారు.ఎన్.ఎం.డి.ఫిరోజ్,డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రాజశేఖర్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాలను పరస్పరం గౌరవించడం అవసరమన్నారు. తమ తండ్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలో మతసామరస్యం నెలకొల్పడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు.క్రీస్తు ప్రేమ తత్వాన్ని, క్షమాగుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి వేడుకలు,రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహించుకోవడం మతాల మధ్య ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు.మీ శత్రువులను కూడా ప్రేమించండి,నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత విలువలు జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధు సూదనరావు, డాక్టర్ రాజశేఖర్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వసుధ, డాక్టర్ మాధవి ప్రసంగించారు. వేడుకలలో ముగింపుగా అతిథులు, ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి, క్రిస్మస్ గీతాల నేపథ్యంలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏనంద్యాలతరఫునఎన్ఎండి ఫిరోజ్, ప్రధాన వక్త డాక్టర్ ఆంద్రూస్ జేసుదాస్,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల లను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల క్రిస్టియన్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల, డాక్టర్ రూఫస్, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఎస్తేర్ వందన, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోనాలిసా,నంద్యాల ఐఎంఏ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి**
**పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 292 దరఖాస్తులు**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





కందనవోలు నంద్యాల....ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని. అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన కలెక్టర్, రీఓపెన్ అయిన 592 దరఖాస్తులను ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ాఒంలో ఉన్న 1,797 దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ అర్జీల ఆడిట్‌ను నిరంతర ప్రక్రియగా తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు ప్రగతి దశను అధికారులు స్వయంగా పర్యవేక్షించి ఆలస్యానికి తావు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజా నమ్మకాన్ని మరింత బలపరచాలని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలుపాణ్యం మండలం సుగాలిమెట్టకు చెందిన కత్రవత్ శేషిబాయి తమ పూర్వీకుల నుండి సాగు చేస్తున్న సర్వే నెం.430లోని రెండు ఎకరాల భూమిని ఆన్లైన్‌లో నమోదు చేసి, అడంగల్ మరియు పాస్‌బుక్ జారీ చేయవలెనని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.×సంజాముల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన ఎం. సుశీలమ్మ తనకు పీఎం?కిసాన్, ఎన్టీఆర్ రైతు భరోసా నిధులు ఇప్పటివరకు అకౌంట్‌లో జమ కావడం లేదని తెలుపుతూ, సమస్యను పరిష్కరించవలసిందిగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.×దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన పి. శివశంకర్ రెడ్డి సర్వే నెం.350/1లో 0.15 సెంట్లు, సర్వే నెం.350/2లో 1.63 సెంట్లు కలిపి మొత్తం 1.78 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, అందులో 1.58 సెంట్లు మాత్రమే ఆన్లైన్‌లో నమోదు అయ్యాయని, మిగతా భూమిని కూడా ఆన్లైన్‌లో ఎంటర్ చేయవలసిందిగా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.×ఈ కార్యక్రమంలో మొత్తం 292 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.×

# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.ఫజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





చిత్తూరు, డిసెంబర్ 8 :(కందనవోలు )పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ఖఉఖీూ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలనుస్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్ , డిఆర్ఓ మోహన్ కుమార్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో , చిత్తూరు ఆర్డీవోశ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్‌వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత బాగుండాలన్నారు.మొత్తం : 370 అర్జీలుఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ మరియు సర్వే డిపార్ట్మెంట్ 226, పంచాయతీరాజ్ శాఖ 2పోలీస్‌శాఖ 14, ద్వామ పిడి 6, విద్యాశాఖ 6, డి.పి.ఓ 6, వైద్య ఆరోగ్యశాఖ 8, అగ్రికల్చరల్ 4, డిఆర్డిఏ పిడి 58, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, సర్వ శిక్షణ అభియాన్ 4, అనిమల్ హస్బండ్రీ 3, హౌసింగ్ 6, మున్సిపల్అడ్మినిస్ట్రేషన్2,వాటర్ రిసోర్సెస్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, ఐసిడిఎస్ 2, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 3, సిపిఓ 4, రోడ్లు మరియు భవనాల శాఖ 2, డిసిసి బ్యాంక్ 2, ఇరిగేషన్ 1, డిసేబుల్ వెల్ఫేర్ 1, మైండ్స్ అండ్ జువాలజీ2, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, డిఆర్ఓ, డిప్యూటీ కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద-శాతం విజయవంతం చేద్దాం: జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్

**సున్న నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి శిశువుకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి**

కందనవోలు పుట్టపర్తి జిల్లావ్యాప్తంగా డిసెంబర్ 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని, ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో పి జి ఆర్ ఎస్ హాలులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో... డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు రూపకల్పన చేసిన "పల్స్ పోలియో గోడపత్రిక"లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ... డిసెంబర్ 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లాలో వంద శాతం విజయవంతం చేయాలి. సున్న నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి శిశువుకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. ఇందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై క్రింది విధంగా సూచనలు జారీ చేశారు.× 21వ తేదీన బూత్ దినం సందర్భంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.× 22 ఴ 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి ఏవైనా పిల్లలు మిస్సయి ఉంటే తప్పనిసరిగా చుక్కలు వేయాలని,× హై-రిస్క్ ప్రాంతాలను మొబైల్ బృందాలు తప్పనిసరిగా సందర్శించి అక్కడ ఉన్న అర్హులైన పిల్లలకు చుక్కలు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా పోలియో బూత్‌కు తీసుకువచ్చి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. ఫైరోజా బేగం, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కే. సురేష్ బాబు, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు

ఏ వ్యాపారమైన సరే సప్లై డిమాండ్ సూత్రం ఆధారంగానే నడుస్తుంది డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు ఆ కంపెనీ ఆర్థికంగా మరింత ఎత్తుకు ఎదుగుతుంది తన సేవలను మరింత విస్తృతం చేసుకుంటుంది వాస్తవానికి కంపెనీ బ్యాలెన్స్ షీట్ మొత్తాన్ని సప్లై డిమాండ్ సూత్రమే నిర్ధారిస్తుంది ఇలాంటి తరుణంలో సేవలను మరింత విస్తరించి ఉద్యోగులను మరింతగా పెంచి గొప్ప సంస్థగా ఎదిగాల్సిన సందర్భంలో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇండిగో సంక్షోభం కళ్ళ ముందు కనిపించేలా చేస్తోంది ముఖ్యంగా ఇండిగో యాజమాన్యం వ్యవహరించిన తీరు భారతీయ ప్రయాణికులకు నరకం చూపిస్తోంది డొమెస్టిక్ సర్వీసులు మాత్రమే కాకుండా నాన్ డొమెస్టిక్ సర్వీసులలో కూడా ఇండిగో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అంతర్జాతీయ ప్రయాణికులు కూడా నరకం చూస్తున్నారు.ఇండిగో సంక్షోభం సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు చెబుతోంది అంతేకాదు ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తేట తెల్లం చేస్తోంది ఇండిగోలో తలెత్తిన సంక్షోభాన్ని సరిగ్గా 30 సంవత్సరాల క్రితమే ఊహించారు చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ ఇది ముమ్మాటికి నిజం. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం ఓ కామెడీ వీడియో ప్రస్తుత ఇండిగో సంక్షోభాన్ని కళ్ళ ముందు ఉంచుతోంది. 1995లో ఫుల్ టెన్షన్ టీవీ షోలో ఎస్ ఓ ఎస్ ఎయిర్ లైన్స్ ఎపిసోడ్ ప్రసారమైంది. ఆ ఎపిసోడ్లో విమానాశ్రయంలో సిబ్బంది కొరత ఉండటంతో ఒక వ్యక్తి లగేజీ నుంచి మొదలు పెడితే ఫ్లైట్ నడపడం వరకు అన్ని పనులు చేస్తాడు.. అప్పట్లో ఆ కామెడీ షో చాలామందిని నవ్వించింది. ఆ ఎపిసోడ్ అప్పట్లో చర్చకు కూడా దారితీసింది. ఇప్పుడు ఇండిగో ఎయిర్లైన్స్ లో నెలకొన్న పరిస్థితికి నాటి ఎస్ ఓ ఎస్ ఎయిర్లైన్స్ ఎపిసోడ్ నిలువుటద్దం లాగా కనిపిస్తోందని నెటిజన్లు పేర్కొంటున్నారు. సిబ్బంది కొరతతో ఒకే ఒక్క వ్యక్తి లగేజీ తీసుకురావడం, టికెట్లు ఇవ్వడం, పైలట్ అవతారం ఎత్తడం వరకు అన్ని చేయడం అప్పట్లో కామెడీగా అనిపించింది. కానీ ఇప్పుడు ఇండిగో సంక్షోభాన్ని చూస్తే భవిష్యత్తు కాలాన్ని ముందే ఊహించినట్టు అర్థమవుతోంది.. ఏది ఏమైనప్పటికీ విమానయాన రంగంలో ఇటువంటి దారుణం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని" నెటిజన్లు పేర్కొంటున్నారు. ఇండిగో సంక్షోభం వల్ల చాలామంది ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇండిగో సంస్థ ఇంతవరకు పూర్తిస్థాయిలో నష్ట నివారణ చర్యలు చేపట్టలేదు.. దీనికి తోడు కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనకు వ్యతిరేకంగా ఇండిగో సంస్థ ఇలా నిరసన తెలిపిందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థ అర్థాంతరంగా విమానాలను రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. స్వయంగా కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగినప్పటికీ పరిస్థితి సద్దుమణగడానికి ఇంకా సమయం పట్టే విధంగా కనిపిస్తోంది. దీనికి తోడు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై అత్యంత సీరియస్ గా ఉంది. ఇండిగో సంస్థ అసలు కథ ఏమిటో చూడాలని విచారణకు ఆదేశించింది. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇండిగో సంక్షోభం చోటు చేసుకోవడానికి గుత్తాధిపత్యమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం మనదేశంలో ఏవియేషన్ రంగంలో ఇండిగో సంస్థకు 63% వాటా ఉంది. ఎయిర్ ఇండియా కు 20% వాటా ఉంది. ఇక మిగతా సంస్థలకు ఉన్న వాటా అంతంత మాత్రమే. 2014లో ఇండిగో సంస్థకు 31.8%, జెట్ ఎయిర్ వేస్ సంస్థకు 21.7%, ఎయిర్ ఇండియాకు 18.4%, స్పైస్ జెట్ కు 17.4%, గో ఎయిర్ సంస్థకు 9.2% ఉండేది. ఇటీవల కేంద్రం అహ్మదాబాద్ ఘటన తర్వాత సరికొత్త నిబంధనలను అందుబాటులోకి తీసుకురావడంతో ఇండిగో సంస్థకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. సివిల్ ఏవియేషన్ రంగంలో గుత్తాధిపత్యం ఉండడంతో ఇండిగో సంస్థ ఉన్నట్టుండి విమానాలను రద్దు చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించుకోవడంలో ఇండిగో సంస్థ నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీంతో విమానాలు రద్దయ్యాయి. సర్వీసులను నిలిచిపోవడంతో ప్రయాణికులకు విమానాశ్రయాలలో నరకం కనిపించింది. వాస్తవానికి ఈ రంగంలో గట్టి పోటీ ఉంటే ఇలా జరిగి ఉండేది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.: దేశంలో ఇప్పుడు కనిపిస్తోంది విమాన సంక్షోభం. దేశీయ విమానయానంలో 60 శాతం షేరింగ్ కలిగిన ఇండిగో విమానయాన సంస్థ గుత్తాధిపత్యం, దాని వ్యక్తిగత ఇబ్బందులతో దేశం మొత్తం బాధపడుతోంది. అలాగని ఇండిగో సంస్థను తక్కువ చేసి మాట్లాడలేం. ధర, సమయపాలన, సేవల్లో ఆ సంస్థ ముందంజలో ఉంది. దాని స్థాయికి ఇతర పౌర విమానయాన సంస్థలు చేరలేకపోతున్నాయి. అయితే ఓ ప్రైవేటు సంస్థ వ్యక్తిగత కార్యకలాపాలతో ప్రభుత్వానికి అంత సంబంధం ఉండదు. రోజువారి కార్యకలాపాలను తొంగి చూసే పరిస్థితి కూడా ఉండదు. కానీ ఇప్పుడు ఇండిగో విమాన సంక్షోభాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పై నెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సో కాల్డ్ మేధావులు బురద జల్లేందుకు సిద్ధపడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం విమాన పైలెట్ల విషయంలో ఏడాదిన్నర కిందట నిబంధనలను పెట్టింది. పౌర విమానయాన ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

# పిజిఆర్ఎస్ అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.:జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్





కందనవోలు పుట్టపర్తి, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రజా సమస్యలను నిర్లక్ష్యం వహించకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ సువర్ణ, ఎస్డిసి రామసుబ్బయ్య, డిఆర్డిఏ పిడి నర్సయ్య హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ×ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..(1) సికేపల్లి మండలం హరేణు చెరువుకి చెందిన ఆదినారాయణ.. తన కుమార్తె మానసిక పరిస్థితి సరిగా లేదని పరిశీలించి విచారణ చేసి దివ్యాంగుల పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. (2) అగలి మండలం నరసంభూది గ్రామానికి చెందిన .. అమ్మా జమ్మా... తన తండ్రి దాన సెటిల్మెంట్ కింద గ్రామంలో తనకు ఇచ్చిన భూమికి వన్ బి అడంగల్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 331 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

# క్రీడల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా అమలవుతోంది

**క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనిస్తోంది**
**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడి**
**"ఖేలో ఇండియా"పథకం ముఖ్య ఉద్దేశం,**
**దాని వివరాలను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**
**సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ**



చిత్తూరు (ఢిల్లీ)- 08-12-25 క్రీడల అభివృద్ధి కోసం "ఖేలో ఇండియా'' పథకం భారతదేశంలో విజయవంతంగా అమలవుతోందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. ఇది క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడాకారులకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు. న్యూఢిల్లీలో శీతాకాల పార్లమెంటు సమావేశాలు విజయవంతంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఆంధ్రప్రదేశ్ ప్రగతితో పాటు, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు అభివృద్ధికి సంబంధించి, అంశాలను లోక్ సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరారు. దీనికి భారత ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం మీడియాకు తెలిపారు. తాజాగా ఖేలో ఇండియా పథకం ముఖ్య ఉద్దేశాన్ని, దేశ వ్యాప్తంగా ఒక రాష్ట్రం ఒక ఆట చొరవ కింద రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయాన్ని అందించిందా.., అలాగే కోచింగ్, క్రీడా పరికరాలు, సహాయక సిబ్బంది వంటి సాఫ్ట్ కాంపోనెంట్ల మంజూరు కోసం విడుదల చేసిన నిధులకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరగా ఇందుకు తక్షణమే స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ,.. సంబంధిత డేటాను సవివరంగా తెలియపరుస్తూ.. తనకు అందించినట్లు తెలిపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., అంతేకాకుండా ఆ పథకం అమలు వల్ల ఆంధ్రప్రదేశ్ కు, చిత్తూరు పార్లమెంటుకు వనగూడిన ప్రయోజనాలను తెలియాలని కేంద్ర యువజనుల వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖను కోరానని, దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ,ఖేలో ఇండియా పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేయడమే కాకుండా తాను కోరిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్లు చెప్పారు. నైపుణ్యమున్న క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు ఖేలో ఇండియా బాటలు వేస్తోందని ఆయన తెలిపారు. ఖేలో ఇండియా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న భారత ప్రభుత్వానికి ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిసెంబర్ 21 న పల్స్ పోలియో కార్యక్రమము..






కందనవోలు నంద్యాల... పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరము నందు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ అధ్యక్షతన జాతీయ వ్యాధినిరోధక టీకాల దినము, 21 డిసెంబర్ 2025 వ తేదీన జరిగి పల్స్ పోలియో కార్యక్రమము పైన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశము నిర్వహించడము జరిగినది. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని 0 నుండి 5సం. ల లోపు పిల్లలందరికి 2 చుక్కల పోలియో వాక్సిన్ వేసి మరియు వేయించి పోలియో వ్యాధిని శాశ్వితము గా నిర్మూలించ వలయునని అందుకు అన్నీ లైన్ డిపార్టుమెంట్లు సమన్వయములో పని చేసి కార్యక్రమును విజయవంతము చేయవలయునవి తెలియజేసిరి,జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5 సం. ల లోపు పిల్లలు 2.38,404 మంది వున్నారని జిల్లావ్యాప్తముగా 1318 బూతులు ఏర్పాటు చేశామని 5,272 మంది సిబ్బంది 21.12.2025 వ తేదీ ఆదివారం బూతు స్థాయిలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడము జరుగుతుందని 22, 23 తీదీలలో ఇంటింటికీ వెళ్ళి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయడము జరుగు తుందని తెలియజేశారు. అన్నీ లైన్ డిపార్ట్మెంట్ లు సహకరించి ఈ కార్యక్రమమును విజయవంతము చేయవలసినదిగా కోరడమైనది. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సి. సుదర్శన్ బాబు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండుల్లో, రైల్వే స్టేషన్ లలో మరియు సంత మార్కెట్ల దగ్గర కూడా ట్రాన్సిట్ పాయింట్స్ (బూతులు) ఏర్పాటు చేసి 5. సం. లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయడము జరుగుతుందని, ఇటుక బట్టీలు పరిశ్రమలలో వ్యవసాయ కూలీల పిల్లలకు మొబైలు టీమలద్వారా పోలియో చుక్కలు వేయడము జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమము లో డి సి హెచ్ ఎస్ డాక్టర్ డి. లలిం, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రసన్న లక్ష్మి డాక్టర్ శ్రీజ, డాక్టర్ శ్రీనివాసులు ఐసిడిఎస్ పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, విద్యా శాఖ, రవాణా శాఖ, ప్రజా సంబందాల శాఖ, మొదలగు లైన్ డిపార్ట్మెంట్ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు..

## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



కందనవోలు శ్రీశైలంలోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# రాష్ట్ర ముదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గా జీ. మణికంఠ



పుంగనూరు, కందనవోలు, డిసెంబర్ 08:-పుంగనూరు పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు జీ. మణికంఠ సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదలియార్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మణికంఠ బాధ్యతలు స్వీకరించారు. పుంగనూ రుకు చెందిన నాయకుడు రాష్ట్రస్థాయి పదవిలో చేరడం స్థానికంగా పార్టీ నాయకులలో ఆనందాన్ని కలిగించింది. జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పుంగనూరులో హిందూ సమ్మేళనానికి ఏర్పాట్లు

పుంగనూరు,కందనవోలు, డిసెంబర్ 08:-రాష్ట్రీయ స్వయంసేవక్ సంస్థ ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకుని పుంగనూరులో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధి త్రిమూర్తిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సంఘ ప్రతినిధులు, మేదావులతో సమావేశం నిర్వహించి సమ్మేళనం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మేళనం నిర్వహించబోయే ప్రదేశం ఎంపిక, అవసరమైన సౌకర్యాలు, జనసేకరణ, నిర్వహణ పథకం వంటి అంశాలపై వివరంగా చర్చించామని చెప్పారు. త్వరలోనే తేదీ ఖరారు చేసి భవ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించేలా అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం పెద్దలు భక్తవత్సలరాజు, బాలసుబ్రమణ్యం, నానబాలమణి, రాజారెడ్డి, నరసింహులు, విజయకుమార్, కుమార్, వినాయక తదితరులు పాల్గొన్నారు



# వందేమాతరం పాట 150 ఏళ్ల చరిత్ర ప్రతి భారతీయుడికి గర్వకారణం.

**పార్లమెంట్ లో ఈ అవకాశం ఇచ్చిన పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు**

**పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉద్వేగ, సుధీర్ఘ ప్రసంగం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




కందనవోలు నంద్యాలభారత పార్లమెంట్ లో 150 ఏళ్ల సుధీర్ఘ చరిత్ర కలిగిన దేశ భక్తి గీతం వందేమాతరం గురించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించిన నా తోటి పార్లమెంట్ సభ్యులకు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మా అభిమాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని అంటూ సోమవారం భారత పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సుధీర్ఘంగా, అద్భుతంగా ప్రసంగించారు.పిలోక్ సభలో ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఈ దేశాన్ని మతం పరంగా విభజించండి. అక్షయ, అంటే ఎప్పటికీ తగ్గించలేనిది అని అర్థం, ఈ పాట, వందే మాతరం, అక్షయ నవమి శుభదినాన రాయబడిందని. అప్పటి నుండి, ఇది మన దేశానికి శాశ్వత గీతంగా మారిందని, ఈ దేశ భక్తి గీతం ప్రతి భారతీయుడి ధైర్యం, ఆశను సూచించే పాట అని, భారతదేశ సామూహిక స్పృహ యొక్క లెక్కలేనన్ని జ్ఞాపకాలను సూచించే పాట అని, గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ 1896 లో కాంగ్రెస్ సమావేశంలో ఈ పాటను పాడారని, అప్పటి నుండి ఇది ప్రవేశించిందని, అప్పుడు వేలమంది ప్రజలు వందేమాతరం నినాదాలతో బెంగాల్ విభజన సమయంలో మార్చ్ చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. ఇది భారతదేశ రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించిన సమయమని, మన గౌరవనీయ ప్రధానమంత్రి ఈరోజు ప్రస్తావించినట్లుగా మనం ఎప్పటికీ మర్చిపోకూడదని, మంచి వ్యక్తులు, అలాంటి వారిలో ఒకరు మేడం వికాజీ, ఆమె విదేశాలలో వందేమాతరం ఉన్న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని, సర్ మదన్ అసూయ, అతను పలికిన చివరి మాట భయం నుండి కాదు, కానీ అది గొప్ప భక్తితో కూడుకున్నదని, అదే వందేమాతరం అని, సావర్కర్ జీని కాలాపానికి పంపి, చావుకు తీసుకువచ్చారనీ. ఆరంభం నుండి అతను పలికిన ఏకైక పదం వందేమాతరమని, ఆంధ్రప్రదేశ్ లోని ఒక చిన్న గ్రామం పెద్దకారాయపల్లి. ఇది స్వరాజ్ లో పాల్గొన్న మొదటి గ్రామమని, దేశంలో సామ్రాజ్యాలను కదిలించిందనీ, ఈ వందేమాతరం పాట స్వాతంత్ర్య ఉద్యమాన్ని మాత్రమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమానికి రూపురేఖలు దిద్దిందన్నారు. ఆధ్యాత్మిక మేల్కొలుపును రాజకీయాలను కూడా కలిపిందనీ. నేను అతని మాటల్లో ఒక మాటని జార్జ్ కోల్ బ్రూక్ కు గ్లాడ్స్ మెమోయర్ వాల్యూమ్ 1లో ఉదహరించాలనుకుంటున్నారు. అదేమిటంటే త్వరలో సాధువులు, సన్యాసుల వల్ల, స్వేచ్ఛగా తిరిగే ఫకీర్ల వల్ల వినాశనం జరగబోతుందనీ, ఏ వ్యక్తులు సామ్రాజ్యాలను, ప్రావిన్స్ లను ఏటా ఆక్రమిస్తున్నారో, అతను ఉపయోగించిన పదాన్ని చూడండని, మన సాధువులు సామ్రాజ్యాలను పీడిస్తున్నారు అని వాడారనీ, త్వరలోనే ఇది మర్చిపోబడిందనీ, మన సాధువులను దోపిడీదారులు, దొంగలతో పోల్చారనీ, కానీ ఆనందమఠ్ పుట్టిన కొద్దిసేపటికే ఇది మళ్ళీ గుర్తుకు వచ్చిందనీ. మనం మాట్లాడుకుంటున్నామన్నారు. అది ఉయ్యాలవాడ, నరసింహ రెడ్డి వార్ కోయలకుంట్లకి చెందిన వారు, అది నా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలో ఉందనీ, నా తల్లి కోవేలకుంట్లలో జన్మించిందని, నా తాత, ముత్తాత ఈ కోవేలకుంట్లకి ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని పార్లమెంట్ లో చెప్పడానికి నేను గర్విస్తున్నాననీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నా పూర్వీకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారనీ, అతని పేరు చరిత్ర పాఠ్య పుస్తకం నుండి తొలగించబడిందనీ, పింగళి వెంకయ్య,మా ఆంధ్రప్రదేశ్ కుమారుడు, జాతీయ జెండాను రూపొందించాడు. చరిత్ర నుండి ప్రధాన సహకారుల్లో ఒకటి తొలగించబడిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన తర్వాత మాత్రమే ఇది జరిగిందనీ, ఎలా ఉంది? ఇక్కడ ప్రజలందరినీ మళ్ళీ గుర్తు చేసుకున్నారన్నారు. ఇప్పుడు మనం మన యువకులను చూస్తున్నాము, వారి రక్త ప్రవాహంలో దేశభక్తి నిండి ఉందనీ, వికాసిత్ భారత్ వైపు నడుస్తున్నారనీ, . ఇది మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన డీమెకలైజేషన్. మేము మతం, కులం, జాతి, లింగంతో సంబంధం లేకుండా ఈ వందేమాతరంని ఎంతో గర్వంగా, ఉత్సాహంగా పాడుతాము. మీరు మాతృభూమికి నమస్కరిస్తారని అన్నారు. నాకు ఎందుకు తెలియదు, కాని దేశం నుండి కొందరు, ఇక్కడ కూర్చున్న కొంత మంది నాయకులు మాతృభూమికి నమస్కరించలేరు. బహుశా వారి విదేశీ ఆజెం వారికి ప్రతిఘటిస్తోందనీ, ఈ రోజు సమావేశానికి రాకుండా, అంత ముఖ్యమైన చర్చలో పాల్గొనకుండా వారిని నిరోధిస్తుందనీ, వందేమాతరం. వందేమాతరం పాట మన తోటల గురించి, మన నదుల గురించి ప్రస్తావిస్తుందనీ, ఇది రాజులు, తిరుగుబాటుదారుల గురించి మాత్రమే కాకుండా రైతుల గురించి, అప్పుడు మన దేశంలోని పిల్లల గురించి బోధిస్తుందన్నారు. అది యుద్ధ నినాదం అని అర్థం చేసుకోండి, దేశభక్తి దేశభక్తి రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించిందనీ, నాకు ఎందుకు తెలియదు, దుర్గా మాత మాతృభూమి అని చెప్పుకునే రాష్ట్రం, ప్రతిరోజు దుర్గా పూజ నిర్వహించే రాష్ట్రం, వారు వందేమాతరం నుండి దుర్గా, వాణి కమల వంటి గొప్ప దైవిక పదాలను తొలగించడంపై కాంగ్రెస్ ఎప్పుడూ ప్రశ్నించలేదన్నారు. 1937లో ఎవరు చేశారో అందరికీ తెలుసు. వందేమాతరంపై అభ్యంతరం తెలిపిన నెహ్రూజీ క్యాబినెట్‌కు చెందిన నాయకుల జాబితా మనందరి దగ్గర ఉంది. జాతీయ గీతం వందేమాతరం జాతీయ గీతంతో సమానంగా గౌరవించబడాలి. మన దేశంలోని ప్రతి హిందూ, ముస్లిం ఈ ప్రకటనను అభినందించారనీ, వారిని అభినందిస్తున్నాననీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.వందేమాతరం 150 సంవత్సరాలు జరుపుకుంటున్నందుకు మా భారత ప్రధానమంత్రికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాననీ, ఈ 150 సంవత్సరాలు కేవలం ఈ ప్రయాణం మన దేశాన్ని ప్రతిబింబిస్తుందనీ. ఈ 150 సంవత్సరాల ప్రయాణం మన పూర్వీకుల ధైర్యాన్ని ప్రతిబింబిస్తుందనీ. ఇది మన గ్రామస్థుల త్యాగాన్ని, మన దేశంలోని లక్షలాది మంది స్వరాలను ప్రతిబింబిస్తుందనీ. ఇది కేవలం దేశభక్తి ఎక్కడ దేశభక్తి రాజకీయ రక్త ప్రవాహంలోకి ప్రవేశించింది? దుర్గా మా మాతృభూమి అని చెప్పుకునే రాష్ట్రం ప్రతిరోజు దుర్గా పూజ చేసే రాష్ట్రం, దుర్గా వాణి కమల వంటి గొప్ప దైవిక పదాలను వందేమాతరం నుండి తొలగించడానికి కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించలేదో నాకు తెలియదన్నారు.1937లో ఎవరు చేశారో అందరికీ తెలుసు. వందేమాతరంపై అభ్యంతరం వ్యక్తం చేసిన నెహ్రూజీ మంత్రి వర్గానికి చెందిన నాయకుల జాబితా మనందరి దగ్గర ఉంది. సార్, మన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీ, అతను..ఆయన మాట్లాడుతూ, ఈ పాటను మతపరమైన పాటగా చూడవద్దు, కాని ఇది మన దేశంలోని ప్రతి హిందువు మరియు ముస్లిం గర్వంగా పాడే ఒక స్ఫూర్తిదాయకమైన పాటగా చూడండి అని అన్నారనీ గుర్తు చేశారు.. మా ఏఆర్ రెహమాన్ సంగీత విద్వాంసుడు తన మాతృభూమికి వందనం ఆల్బమ్‌లో ఈ వందే మాతరాన్ని పాడి మొత్తం దేశంలో ప్రకంపనలు సృష్టించాడనీ. ఈ వందేమాతరం పాడి దేశమంతటా అలజడి సృష్టించారనీ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జాతీయ గీతం వందేమాతరం జాతీయ గీతంతో సమానంగా గౌరవించబడాలని పేర్కొన్నారనీ, మన దేశంలోని ప్రతి హిందువు మముస్లిం ఈ ప్రకటనను అభినందించారనీ, ప్రధానికి నేను కృతజ్ఞుడను అనీ, మన గ్రామాలు మన దేశంలోని లక్షలాది మంది ప్రజల గొంతుక కూడా. ఇది కేవలం సంగీత స్వరం లేదా సాహిత్యం కాదనీ, ఇది ప్రతి భారతీయుని ఆత్మను దేశభక్తితో నింపే శక్తి అనీ, ఈ ప్రసంగం కాగితం ముక్క నుండి కాదు, నా హృదయం నుండి వచ్చిందనీ నేను ఇక్కడ చెప్పడానికి గర్విస్తున్నాననీ, నేను నా తల్లిదండ్రుల తల్లి భూమికి ఓటు వేస్తాననీ, దేశానికి, నా దేశ పార్లమెంటులో ఈ పార్లమెంటులో నిలబడి నేను వందేమాతరం, భారత్ మాతా కి జై అని చెబుతాననీ. నా ప్రసంగానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు అనీ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తన ప్రసంగాన్ని ముగించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 308 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి:జిల్లా కలెక్టర్ డా,ఎస్. వెంకటేశ్వర్**





కందనవోలు తిరుపతి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ-184, సెర్ప్ -15, ట్రెజరీ - 1, షుగర్ కెన్ - 2, సివిల్ సప్లైస్ - 2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ - 9, హౌసింగ్ - 2, జి.ఎస్.డబ్ల్యూ ఎస్ - 1, పంచాయతీరాజ్ - 22, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 9, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ - 2, పోలీస్ - 15, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ - 5, విద్యుత్ శాఖ - 4, వాటర్ రిసోర్సెస్ - 5, దేవాదాయశాఖ - 1, ఐసిడిఎస్ - 1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ - 1, రుయా - 1, టిటిడి - 1, మత్స్యశాఖ - 2, ఫ్యామిలీ వెల్ఫేర్ - 5, డిసేబుల్ వెల్ఫేర్ - 1, ఫారెస్ట్ - 1, మోడల్ స్కూల్ - 2, సైనిక్ వెల్ఫేర్ - 1, సెకండరీ హెల్త్ - 1, టూరిజం - 1, స్కూల్ ఎడ్యుకేషన్ - 7, లేబర్ డిపార్ట్మెంట్ - 1, సోషల్ వెల్ఫేర్ - 1, రూరల్ వాటర్ సప్లై - 1, కాలేజ్ ఎడ్యుకేషన్ - 1 వెరసి మొత్తం 308 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు

# పి.జి.ఆర్.ఎస్ కు 351 అర్జీలు





కందనవోలు గుంటూరుప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో 351 అర్జీలు అందాయి. సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతి అర్జీని విధిగా పరిశీలించి తగిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అందిన వినతులలో కొన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గుంటూరు పట్టణం మారుతీనగర్ కు చెందిన షేక్ మదర్ సాహెబ్ వృధాప్య పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. గుంటూరు పట్టణం రామిరెడ్డినగర్ కు చెందిన షేక్ ఖైరణ్ అప్కస్ ద్వారా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. గుంటూరు పట్టణం రెడ్డి పాలెంకు చెందిన జి.నిర్మాల దేవి తనకు ఇంటిని మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన తిరుపతమ్మ అర్జీని సమర్పిస్తూ ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.తాడికొండ మండలం బండారుపల్లికి చెందిన జాల ఏసయ్య వికలాంగుల పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. గుంటూరు పట్టణం కొండయ్య కాలనీకి చెందిన జజ్జరి రమణ వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.కొలిపర మండలం అత్తోటకు చెందిన ఎస్.పిచ్చయ్య రీ సర్వే చేయాలని కోరుతూ ఆర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరులో హిందూ సమ్మేళనానికి ఏర్పాట్లు





పుంగనూరు,కందనవోలు, డిసెంబర్ 08:-రాష్ట్రీయ స్వయంసేవక్ సంస్థ ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకుని పుంగనూరులో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధి త్రిమూర్తిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సంఘ ప్రతినిధులు, మేదావులతో సమావేశం నిర్వహించి సమ్మేళనం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మేళనం నిర్వహించబోయే ప్రదేశం ఎంపిక, అవసరమైన సౌకర్యాలు, జనసేకరణ, నిర్వహణ పథకం వంటి అంశాలపై వివరంగా చర్చించామని చెప్పారు. త్వరలోనే తేదీ ఖరారు చేసి భవ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించేలా అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘ పెద్దలు భక్తవత్సలరాజు, బాలసుబ్రమణ్యం, నానబాలమణి, రాజారెడ్డి, నరసింహులు, విజయకుమార్, కుమార్, వినాయక తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా గాండ్లపల్లి అభయాంజనేయ స్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





పుంగనూరు, కందనవోలు,డిసెంబర్ 08:-చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ గాండ్లపల్లి లో ఆదివారం అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ చైర్మన్గా పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ మరో 15 మంది సభ్యులు పరమాన్నం చేశారు ఉదయాన్నే ఆలయంలో విశేష పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు

# టోల్గేట్ వద్ద మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలి



పుంగనూరు, కందనవోలు,డిసెంబర్ 08:-పుంగనూరు మండలం కొండసముద్రం గ్రామ సమీపంలోని టోల్గేట్ వద్ద తక్షణమే మరుగుదొడ్ల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డ్రైవర్లు కోరుతున్నారు. ముంబై?చెన్నై ప్రధాన జాతీయ రహదారిపై రోజూ వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతున్నప్పటికీ, టోల్గేట్ వద్ద ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడం ప్రయాణికులు, డ్రైవర్లకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రయాణ సమయంలో కనీస స్వచ్ఛతా వసతులు అందుబాటులో ఉండటం అత్యవసరమని డ్రైవర్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించి టాయిలెట్ సదుపాయాలను ఏర్పాటు చేసి సహకరించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## భోగాపురం అలా... విజయవాడ ఇలా

విజయవాడ, డిసెంబర్ 8,భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్‌కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్‌వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం ఏళ్లకేళ్లు సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్‌తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ను ఉఓఖీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్‌గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్‌వే విస్తరణ చేసినా నిరుపయోగంగా పడిపోయింది. ఢిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ?హైదరాబాద్ రూట్‌లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్‌నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్‌లైన్‌లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

## సాగర తీరంలో రియల్ బూమ్

విశాఖపట్టణం, డిసెంబర్ 8, సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తు?న్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్-సిటీ అప్‌గ్రేడ్‌లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన మేసన్‌లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తు?న్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కేల్-అప్ అప్రెంటిస్‌షిప్‌లు, కాంట్రాక్టర్-ఇన్‌స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

## సలసలగా మారుతున్న శింగనమల

అనంతపురం, డిసెంబర్ 8, శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వ్‌డ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చనని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.

# 37 మంది ఎమ్మెల్యేలు మారలేదు..

విజయవాడ, డిసెంబర్ 8,ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. శనివారం రోజున టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్‌ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తోందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు.అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు.. పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది.మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట.అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, ఎ హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్.పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు.రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి.. పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

## ఆన్ లైన్ లో పందెం కోళ్లు...

ఏలూరు, డిసెంబర్ 8, సంక్రాంతి అనగానే తెలుగు వారికి గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు గుర్తుకువస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు ఉండే డిమాండ్‌కు తగ్గట్టే పుంజుల విషయంలో శ్రద్ధ పెడతారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోళ్ల పెంపక సెంటర్లు 200లకు పైగా ఉన్నాయి.సంక్రాంతి సీజన్‌లో వీటి విక్రయాల ద్వారా రూ.15 కోట్ల పైనే వ్యాపారం జరుగుతుంది. గతంలో కోడిపుంజులు కొనాలంటే వాటిని పెంచేవారి వద్దకు వెళ్లి కొనేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ వాటిని అమ్ముతున్నారు.పందెం కోళ్లకు శిక్షణను ఇవ్వడంతో పాటు మేత, మందులకు ఒక్కో పుంజుకు రూ.20,000-రూ.25,000 వరకు ఖర్చుచేస్తారు. ఒక్కో పుంజు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ధర పలుకుతుంది.ఫేస్‌బుక్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్, యుట్యూబ్‌ను వాడుకుంటూ భీమవరం, తాడేపల్లిగూడెం, కోనసీమ వంటి ప్రాంతాల్లోని కొందరు వీటిని అమ్ముతున్నారు. ఆ కోళ్లను సంబంధించిన వివరాలు



అన్నీ చెబుతున్నారు. కోళ్లను ఇస్తున్న శిక్షణ, ఆహారం వంటి వివరాలపై రీల్స్ చేసి పెడుతున్నారు. అంతేకాదు, ఈ-కామర్స్ వెబ్‌సైట్లలోనూ పందెం కోళ్లు దర్శనమిస్తున్నాయి.సంక్రాంతి సంబరాలు మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నాయి. వందల కోట్లలో జరిగే పందేలు కావడంతో పందెం కోళ్లు మామూలుగా ఉండవు. బాడీ బిల్డింగ్ లేదా కుస్తీ పోటీల్లో దిగేటప్పుడు ఎలా తర్ఫీదు పొందుతారో అచ్చం అలానే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. పందేలు వందల కోట్లలో ఉంటే పందెం కోళ్లు ఎంత ధర పలుకుతుంటాయో తెలుసా..గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కూడా ఓ వ్యాపారం మరి.సంక్రాంతి వచ్చిందంటే పిండి వంటలు, అతిథి మర్యాదలే కాదు.. కోస్తా జిల్లాల్లో మరీ ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు పెద్దఎత్తున ఉంటాయి. కోడి పందేల కోసం ప్రత్యేకంగా స్టేడియంలు నిర్మిస్తారు. ఎల్‌సిడీ స్క్రీన్లపై కోడి పందేలను చూపిస్తారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో రాత్రులు కూడా యధావిధిగా కొనసాగుతాయి. పోలీసులు అనుమతిచ్చినా ఇవ్వకున్నా కోడి పందేలు ఆగవు.కోడి పందేలకు సిద్ధమయ్యే కోళ్ల ధర కనీసం 20 వేల నుంచి ప్రారంభమై 2 లక్షల వరకూ ఉంటుంది. ఇది కేవలం కోడి పుంజు ఖరీదు మాత్రమే. పందెం కోళ్లలో చాలా రకాలుంటాయి. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి, డేగ, నెమలి, కౌజు, పూర, నల్లబొర ఇంకా ఇతర రకాలున్నాయి. జాతిని బట్టి రంగును బట్టి ధర ఉంటుంది. సంక్రాంతి 6-8 నెలల ముందు నుంచే వీటికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. తిండికే చాలా ఖర్చు పెడుతుంటారు. బాదం పప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కీమా, విటమిన్ ట్యాబ్లెట్స్ ఇలా మెనూ పెద్దదే ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ మూడు పూటలా పెడతారు. స్నానం గోరు వెచ్చని నీటితో చేయిస్తారు. చిన్న చిన్న కొలనులు ఏర్పాటు చేసి ఈత కొట్టిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఆయుర్వేద వనమూలికలతో తయారైన ఆయిల్‌తో కోళ్లకు మసాజ్ చేస్తారు. కోళ్లు యాక్టివ్‌గా ఉండేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందంటారు. కేవలం రెండు ఉభయ గోదావరి జిల్లాల్లోనే సంక్రాంతికి 300-500 బరులు సిద్ధమౌతాయి. రాజమండ్రి, కాకినాడ, రాజానగరం, కాట్రేనికోన, అమలాపురం, రాజోలు, రావులపాలెం, సఖినేటిపల్లి, అంబాజీపేట, కొత్తపేట, మలికిపురం, నర్సాపురం, భీమవరం, పాలకొల్లు, వీరవాసరం, తణుకు, ఏలూరు, భీమడోలు ఇలా అన్ని ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు కోట్ల రూపాయల టర్నోవర్‌తో జరుగుతుంటాయి. బరిని బట్టి 1 లక్ష నుంచి 25 లక్షల వరకూ ఒక్కొక్క కోడి పందెం జరుగుతుంది.

## కోటి సంతకాలు పూర్తి అయ్యాయా..

విజయవాడ, డిసెంబర్ 8, జగన్మోహన్ రెడ్డి దేనిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తాను బెంగళూరులో ఉంటాను మీరు పోరాటం చేయండి అన్నట్టు ఉంది ఆయన పరిస్థితి. కూటమి ప్రభుత్వంపై పిలుపునిచ్చిన ఒక్క ఆందోళన కార్యక్రమంలో సైతం జగన్మోహన్ రెడ్డి కనిపించలేదు. ఆయన ఎప్పుడూ ప్రెస్ మీట్లకు పరిమితం అవుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి 175 నియోజకవర్గాల నేతలతో టచ్ లోకి వస్తున్నారు. వారికి ఆదేశాలు ఇచ్చి ఏవేవో కార్యక్రమాలను చేయిస్తున్నారు. వాటినే గ్రాండ్ సక్సెస్ అని చెప్పి ప్రకటనలు ఇస్తున్నారు. అనుకూల మీడియాలో చెప్పిస్తున్నారు. అయితే తాజాగా కోటి సంతకాల కార్యక్రమం పూర్తయిందని.. ఆ కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్కు నివేదిస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ కోటి సంతకాలపై రకరకాల ప్రచారం సాగుతోంది.ఐదు కోట్ల మంది జనాభా ఉన్నారు. కోటి సంతకాలు అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు విధిగా సంతకం చేయాలి. ఇప్పుడు కోటి సంతకాలు పూర్తయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చెబుతోంది. అయితే ఈ సంతకాలు ఎలా చేశారు అన్నది ఇప్పుడు ప్రశ్న. పైగా దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తల అంతంత మాత్రమే. చాలామంది నేతలు నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ అందుబాటులో రావడం లేదు. అటువంటి చోట్ల ప్రజలు సంతకాలు చేశారా? ఏదో యాంకర్ శ్యామల లాంటి వారు హైదరాబాదులో శిబిరాలు నిర్వహించి సంతకాలను సేకరించారు. పోనీ ఆమెలా ఏపీలో ఏ నియోజకవర్గంలో అటువంటి ప్రయత్నం జరిగింది? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది కూడా.జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాలు అనేసరికి అనేక రకాల సందేహాలు వచ్చాయి. అయితే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసిందని ఈ సంతకాలు అని చెప్పుకొచ్చారు. కానీ గతంలో ఆయన తుఫాన్లు సంభవించిన సమయంలో సైతం కోటి రూపాయల విరాళం ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఖర్చుపెట్టిన దాఖలాలు కూడా లేవు. ఎవరైనా ముఖ్యమంత్రి సహాయనిధికి సాయం అందిస్తారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తానే సొంతంగా ఖర్చు పెడతానని చెప్పి కొంచెం కొంచెం తిట్లు పంపించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అదే మాదిరిగా కోటి సంతకాల సేకరణ ఉంటుందని సెటైర్లు పడుతున్నాయి. ఏదైనా పార్టీ కార్యక్రమం చేసినప్పుడు సీరియస్గా చేయాలి తప్ప.. ఇలా చేస్తే మాత్రం వికటించే పరిస్థితిలే అధికం. ఆ అంశంపై ఉన్న సీరియస్ నెస్ తగ్గుతుంది.

# ఆదిమూలం రివర్స్ అటాక్..

తిరుపతి డిసెంబర్ 8, తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటిక్స్ రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రాసలీల వీడియోతో ఇరికిపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంను టీడీపీ అధిష్ఠానం పక్కన పెట్టి, శంకర్ రెడ్డి అనే కొత్త నేతను ఇంచార్జ్‌గా నియమించడంతో రగడ మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నా.. తనకు సరైన ప్రోటోకాల్ దక్కడం లేదంటూ ఆదిమూలం గొడవ చేస్తున్నారు. తిరిగి తనకు పార్టీలో స్థానం దక్కదని డిసైడ్ అయిన ఆదిమూలం..ఇక తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. మరోవైపు పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతూ, నియోజకవర్గంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారట. టీడీపీ అంతర్గత కలహాలతో సత్యవేడు రాజకీయం రసవత్తరంగా మారింది.కోనేటి ఆదిమూలం. సీనియర్ మోస్ట్ పొలిటికల్ లీడర్. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగారు. మొన్నటి ఎన్నికల్లో లాస్ట్ మూమెంట్‌లో టీడీపీ టికెట్ దక్కించుకుని సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కొద్ది నెలలకే..రాసలీల వీడియో రూపంలో బ్యాడ్ లక్ ఆయన తలుపు తట్టింది. దీంతో సీఎం చంద్రబాబు ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి ఆదిమూలం తిరిగి టీడీపీకి దగ్గరయ్యేందుకు రకరకాల యత్నాలు చేశారు. అయితే పార్టీ పెద్దలు మాత్రం ఆదిమూలంను పట్టించుకోలేదు.లేటెస్ట్‌గా శంకర్ రెడ్డిని టీడీపీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించింది. గత కొన్నేళ్లుగా టీడీపీకి తెరవెనక సహాయ సహకారాలు అందిస్తున్న శంకర్ రెడ్డి ఇప్పుడు నేరుగా సీన్‌లోకి వచ్చారు. మరోవైపు తనకు పార్టీలోకి రీఎంట్రీ లేదని కన్ఫామ్ చేసుకున్న ఆదిమూలం..ఇక రివర్స్ అటాక్ స్టార్ట్ చేశారు. పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డిపై మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సత్యవేడులో శంకర్ రెడ్డికి ఏం పని అంటూ..విమర్శలు ఎక్కుపెడుతున్నారు ఎమ్మెల్యే. తాను దళితుడిని అయినందు వల్లే అధికారులు గౌరవం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందంటూ వాయిస్ రైజ్ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలోనూ రెండు వర్గాలు గొడవ పడ్డాయి. ఈ వివాదం క్రమంగా ముదురుతోంది.నియోజకవర్గ ఇంచార్జ్‌గా వచ్చిన శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. దూకుడుగా ముందుకు వెళ్తూ ఎమ్మెల్యే ఆదిమూలంకు అన్ని విధాలుగా చెక్ పెట్టి, ఆయనను ఒంటరి చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారట. నియోజకవర్గమంతా కలియ తిరుగుతూ మండలాల వారీగా కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆదిమూలంకు వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నారు. అధిష్టానం ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో సత్యవేడులో మళ్లీ పార్టీని గాడిన పెట్టే పనిలో ఉన్నారు.మరోవైపు నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులంతా ఇటీవల తిరుపతిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆదిమూలం వ్యవహారాన్ని ఎండగట్టడం సంచలనంగా మారింది.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో పురోగతి తీసుకురావాలి: కలెక్టర్ ఓ. ఆనంద్



కందనవోలు అనంతపురం, పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంలో మరింత పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పిజిఆర్ఎస్, ఉపాధి హామీ పథకం, జీఎస్‌డబ్ల్యూఎస్, అన్నా క్యాంటీన్లు, శానిటేషన్ తదితర అంశాలను సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ:పిజిఆర్ఎస్‌లో పెండింగ్ ఖీఫ్ఖీ కేసులు త్వరగా పరిష్కరించాలని, తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను రోజుకు 75?80 వేల వరకూ పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేయాలని సూచించారు.బండ్ ప్లాంటేషన్, పల్లెవనాలు వంటి పనులను వేగవంతం చేయాలని చెప్పారు.స్క్రబ్ టైఫస్‌పై అవగాహన పెంచి క్లీనింగ్ చర్యలు చేపట్టాలని వైద్య శాఖకు సూచించారు.జీఎస్‌డబ్ల్యూఎస్ ఇ-ఐజఅ పెండింగ్, శానిటేషన్ పనులు, చెత్త తొలగింపుపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అన్నా క్యాంటీన్ల అమల్లో మరింత మెరుగులు దిద్దాలని సూచించారు.ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నరు

# రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో శాంతినికేతన్ విద్యార్థుల రాష్ట్రస్థాయి ఘనవిజయం...




శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల , క్రాంతినగర్ ? నంద్యాల విద్యార్థులు రామానుజన్ మాథ్స్ ఒలింపియాడ్ రాష్ట్రస్థాయి పరీక్షలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పరీక్షలో మా పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎస్. హరి చరణ్ రాష్ట్రవ్యాప్తంగా 2వ ర్యాంక్, 8వ తరగతి విద్యార్థి కే. యజ్ఞ చరణ్ రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్, 7వ తరగతి విద్యార్థి ఎం. నరేంద్ర రెడ్డి రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించి పాఠశాల ఖ్యాతిని మరోసారి ఎత్తిపట్టారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ సుధాకర్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు గోల్డ్ మెడల్, మిమెంటో మరియు అభినందన పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ ? రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ వంటి ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి పోటీల్లో హరి చరణ్, యజ్ఞ చరణ్, నరేంద్ర రెడ్డి విజయం సాధించడం మా పాఠశాల బోధనా ప్రమాణాలు, గురువుల కృషి మరియు విద్యార్థుల క్రమశిక్షణకు నిదర్శనం. ఈ విజయం భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలను లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిభావంతులకు ప్రేరణగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను సిద్ధం చేసిన ఐ ఐ టి ఫౌండేషన్ టీచింగ్ స్టాఫ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శాంతినికేతన్ పాఠశాల రాష్ట్ర?జాతీయ స్థాయిలో మరిన్ని ప్రతిభలను వెలికితీసేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

# పెద్ద హరివాణం గ్రామంలో డబ్ల్యూడీసీ పనులకు శ్రీకారం..పాల్గొన్న చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప..




కందనవోలు న్యూస్ డిసెంబర్ 08:ఆదోని మండల పెద్ద హరివాణం గ్రామంలో డబ్ల్యూ డి సి పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. డబ్ల్యూడీసీ చైర్మన్ బోయ సోమ, సభ్యులు కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుమ?కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పాల్గొని నీటి గుంత భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా హరివాణం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన వారు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు వ్యవసాయ రంగంలో చేపడుతున్న అభివృద్ధి పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల మరియు రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

# బాలల సంక్షేమం విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నాం

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ**





కందనవోలు కలెక్టరేట్ ప్రతినిధి , డిసెంబర్ 08: బాలల సంక్షేమం ? విద్యా ప్రమాణాల మెరుగుదల కు కృషి చేస్తున్నాం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మంగళవారం పెద్దపాడు లో దామోదరం సంజీవయ్య బాల సదనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వసతి గృహ అధ్యాపకులు చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా బాల్యవివాహాల నివారణ అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చైర్‌పర్సన్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. తదనంతరం వసతి గృహంలోని డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల పడక గదులను పరిశీలించి అందిస్తున్న సదుపాయాలపై సమగ్రంగా ఆరాతీశారు విద్యార్థులతో ప మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, భోజనం, చదువు, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బాల సదనాల్లో విద్యతో పాటు బాలల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పిస్తూ,పిల్లలు బయటి ప్రపంచంలో ఎలా మెలగాల, అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అని అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. బాల సదనం లో వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని,పిల్లలు బాగా చదువుకోవాలని, ధైర్యంగా జీవించాలని ఆమె సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ, పిల్లల శ్రేయస్సును ప్రాధాన్యంగా తీసుకుని, బాగా చూసుకోవాలని ఆమె సూచించారు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, బాల సదనం లో 48 మంది పిల్లలు ఉన్నారని, వీరికి మెరుగైన వసతులను కల్పించాల్సిన అవసరం ఉందని, వీటిని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు బాల్య వివాహాలు చేయకూడదని, ఈ మేరకు తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు సమాజంలో ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా జీవించేలా ఆడపిల్లలకు చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ రోహిణి, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అయ్యప్ప 46వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



కందనవోలు నంద్యాల.... శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నంద్యాలలో నిర్వహించిన 46వ మండల దీక్షా శిబిరం మరియు పడిపూజ కార్యక్రమం సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి దీక్ష కేవలం భక్తి మార్గానికే పరిమితం కాదని, దీక్షలో ఉన్న ప్రతి అయ్యప్ప మాలధారణ భక్తుడు సామాజిక సేవకు ప్రతీకగా నిలుస్తారని కొనియాడారు. “స్వామి సన్నిధానంలో కుల, మత, వర్గ విభేదాలు మరుగునపడి, మానవత్వం, సమభావం, సేవా భావం అనే మహత్తర సందేశం ప్రపంచానికి అందుతుంది,” అని పేర్కొన్నారు. అయ్యప్ప దీక్షలో పాటించే కఠిన నియమాలు, పద్ధతులు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, ఈ నిష్ఠనే ప్రజా జీవితంలో కూడా పాటిస్తే, పది మందికి సేవ చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రతి అయ్యప్ప భక్తుడిలో ఉన్న స్వామి వారి సేవా స్ఫూర్తిని ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాలకు ప్రజలు చూపే శ్రద్ధ, భక్తి అభినందనీయమన్నారు. ఈ ప్రాంతంలో ఇటువంటి పవిత్రమైన కార్యక్రమాలు నిరంతరం జరగడం నంద్యాలకు శుభసూచకమని తెలిపారు. ఈ 46వ మండల దీక్షా శిబిరాన్ని, పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం సభ్యులను, నిర్వాహకులను ఫిరోజ్ ప్రత్యేకంగా అభినందించారు.?ఈ కార్యక్రమంలో పూజారి , గోపి స్వామి , గంగిశెట్టి శ్రీధర్ , నాగరాజు , బవిరి శెట్టి శ్రీధర్ , లక్ష్మయ్య గురుస్వామి , పత్తి సుబ్బయ్య , రామలింగా రెడ్డి , చెన్నప్ప రెడ్డి , శ్రీరామ్ మూర్తి , జనార్దన్ , చలం బాబు , ఖండే శ్యామసుందర్ లాల్ , ఉప్పరి సురేష్ కుమార్ , మధు , కిరణ్ మరియు శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తైక్వాండో విజేతలకు అభినందన.

**అభినందించిన డాక్టర్ రవి కృష్ణ.. మార్షల్ ఆర్ట్స్ క్రీడలు ఆత్మస్థైర్యం పెంచుతాయి: డాక్టర్ రవి కృష్ణ**



కందనవోలు నంద్యాల....నంద్యాలలో ఆదివారం స్థానిక పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సర్దార్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో బాలకృష్ణ మాస్టర్ శిక్షణలో విజేతలుగా నిలిచిన తైక్వాండో క్రీడాకారులను ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సోమవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులలో ఆత్మస్థైర్యం పెంచుతాయని,ఆత్మవిశ్వాసం ఇనుమడింప చేస్తుందని అన్నారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు నిరంతర సాధన ద్వారా రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇచ్చిన బాలకృష్ణ మాస్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు క్రమశిక్షణ తో,నిరంతర సాధన చేసి నైపుణ్యం పెంచుకోవడం క్రీడలలో విజయాలు సాధించడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, బాలకృష్ణ మాస్టర్,పతకాలు సాధించిన గీతామాధురి,గురు సుదక్ష, వైష్ణవి, అస్మా తబసుం, మేఘన,షారుక్ అహ్మద్, విష్ణు, సాయి కృష్ణ మోహన్ ,మహమ్మద్ అయాన్,గురు దశ్వంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ మేళాలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన జయశంకర్ భూపాల పల్లి సింగరేణి స్కూల్ ఉన్నంత పాఠశాల విద్యార్థులు...



కందనవోలు డిసెంబర్ 8 జయశంకర్ భూపాలపల్లి జిల్లా. డిసెంబర్ 5 ఆరవ తేదీలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ మేళ లో సింగరేణి ఉన్నంత పాఠశాల జయశంకర్ జిల్లా నుండి 4 ఎగ్జిబిషన్లను ప్రదర్శించడం జరిగినది. వీటిలో ఇన్స్పైర్ విభాగం నుండి 78 ఎగ్జిబిట్లను ప్రదర్శించగా 8 ఎగ్జిబిట్లను మాత్రమే ఉత్తమమైనవిగా ఎంపిక చేశారు ఈ 8 ఎగ్జిబిట్ లో ఉమెన్ సేఫ్టీ డయాస్ అనే టీం నుండి చిరంజీవి ఎం అశ్రిత రాష్ట్రస్థాయి కి ఎంపిక కావడం జరిగినది అదేవిధంగా గణిత విభాగం నుండి యూసెస్ ఆల్జీబ్రా ఫార్ములా ఇన్ డైలీ లైఫ్ అనే టీం నుండి ఎస్ పూజాలక్ష్మి మరియు సిహెచ్ రక్షిత లు జిల్లాస్థాయిలో స్థానంలో గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను జయశంకర్ భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి. పాఠశాల కరస్పాండెంట్ కే మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విజ్ఞాన్ కాలేజ్ కలయికతో విద్యార్థుల భవిష్యత్తు అద్భుతం






కందనవోలు నందికొట్కూరు:=నందికొట్కూరు విద్యా రంగానికి కొత్త దిశను చూపించే చారిత్రాత్మక క్షణం విజ్ఞాన్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఆవిష్కృతమైంది. వేదాంతు మరియు విజ్ఞాన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక వేదాంతు లెర్నింగ్ సెంటర్ను ఘనంగా ప్రారంభించిన ముఖ్య అతిథి ఎమ్మెల్యే శ్రీ గిత్తా జయసూర్య ఈ కలయిక భవిష్యత్ తరాలకు గేమ్-చేంజర్ అవుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల సామర్థ్యాలను ప్రపంచ స్థాయి వేదికపై నిలబెట్టే శక్తి ఈ భాగస్వామ్యంలో ఉందని ఆయన ప్రసంగంలో హైలైట్ చేశారు.కార్యక్రమ అధ్యక్షత వహించిన కాలేజీ కరస్పాండెంట్ గాంధీ విజ్ఞాన్ విద్యాసంస్థ గత సంవత్సరాల్లో సాధించిన అసాధారణ విజయాలను, ఫలితాల్లో నమోదు చేసిన విశేష పురోగతిని, సంస్థ నిర్మించిన విశ్వాసాన్ని స్పష్టంగా వివరించారు. “విజ్ఞాన్ యొక్క శ్రమ, క్రమశిక్షణ, మరియు నాణ్యతపైన నిలిచిన అంకితభావమే మన విజయాల పునాది” అని ఆయన గర్వంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా విజన్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్. వినోద్ కుమార్ వేదికపైకి వచ్చి, కొత్తగా ప్రారంభమైన వేదాంతు లెర్నింగ్ సెంటర్ పై ప్రీమియమ్ ప్రెజెంటేషన్ అందించారు. జాతీయ స్థాయి టాప్ ఫ్యాకల్టీ, ౦ఎ ఆధారిత లెర్నింగ్, అధునాతన డిజిటల్ మాడ్యూల్స్ ఎలా విజ్ఞాన్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు అందించబోతున్నాయో స్పష్టంగా వివరించారు.“విజ్ఞాన్ పట్టుదల + వేదాంతు టెక్నాలజీ = భవిష్యత్ విజయాల నూతన సమీకరణం” అని ఆయన పేర్కొన్నారు. పాల్గొని ఈ చారిత్రాత్మక కలయికకు తమ మద్దతు తెలియజేశారు. విజ్ఞాన్ సిబ్బంది మరియు విద్యార్థులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారు.విద్యలో నూతన యుగానికి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా మాత్రమే కాదు, జిల్లా విద్యా వలయంలో కూడా చర్చనీయాంశమైంది.విజ్ఞాన్ ముందడుగు ? వేదాంతు శక్తి ? భవిష్యత్తు వైపు దృఢమైన అడుగు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, డైరెక్టర్ పరమేశ్ , సునీత , గాంధీ నాయుడు , రహమాన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, లాయర్ జాకీర్, బీసీ సెల్ టీడీపీ అధ్యక్షులు వేణు, ఏ పి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు రాగిణీ నర్సరాజు, నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏ ఐ టి యూ సి రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు, రైతు సంఘం నాయకులు రాజు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు గిత్త ప్రతాప్, తదితరులు..

# రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

కందనవోలు వై.ఎస్.ఆర్ కడపజిల్లా పర్యటన నిమిత్తం సోమవారం విమానంలోకడప ఎయిర్‌పోర్ట్‌కు విచ్చేసిన రాష్ట్ర రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.



EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED AT VSAR PUBLICATIONS 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006PUBLISHED FROM H.NO:61-9-7A, KAALA NAGAR, KRISHNA LANKA, NEAR RAMALINGESWARAPETA, VIJAYAWADA URBAN, KRISHNA, ANDHRA PRADESH - 520013. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, REG : APTEL/25/A2867